సూర్య 18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

4 PM
www.suryaa.com
గురువారం
24-07-2025
పేజీలు: 02




# హరి హర వీరమల్లు రివ్యూ



బ్రో తర్వాత పూర్తిగా రాజకీయాలకు పరిమితమైపోయాడు పవన్ కళ్యాణ్. మళ్లీ ఆయన నుంచి వచ్చిన సినిమా హరిహర వీరమల్లు. ఐదేళ్ల కింద మొదలైన ఈ సినిమా ఎన్నో కష్టనష్టాలు పడి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి పవన్ చెప్పినట్టు నిజంగానే అదిరిపోయిందా లేదా అనేది పూర్తి రివ్యూలో చూద్దాం..

వీరమల్లు (పవన్ కళ్యాణ్) ఒక దొంగ. రాబిన్ హుడ్ తరహాలో పెద్దవాళ్ళను కొట్టి పేదవాళ్లకు పెడుతూ ఉంటాడు. అలాంటి సమయంలో వీరమల్లుకు ఒక దొర (సచిన్ ఖేడ్కర్) నుంచి పిలుపు వస్తుంది. అక్కడే పంచమి (నిధి అగర్వాల్) ను చూసి ఇష్టపడతాడు వీరమల్లు. తనను దొరల చెర నుంచి తప్పించాలి అంటూ పంచమి కోరడంతో సరే అంటాడు వీరమల్లు. అదే సమయంలో కుతుబ్షాహీల నుంచి వీరమల్లుకు పిలుపు వస్తుంది. ఎర్రకోటలో నెమలి సింహాసనం మీద ఉన్న కోహినూర్ వజ్రాన్ని దొంగిలించి తీసుకురావాలి అంటూ కుతుబ్షాహీ ప్రభువు.. వీరమల్లును కోరతాడు. ఆ నెమలి సింహాసనం మీద నరరూప రాక్షసుడు అయిన ఔరంగజేబు (బాబి డియోల్) కూర్చొని ఉంటాడు. మతం మారకపోతే పన్ను కట్టాల్సిందే అని హిందువులను హింసిస్తుంటాడు. అలాంటి వాడి సింహాసనం మీద నుంచి కోహినూర్ వజ్రం కోసం తన దండుతో ఢిల్లీ బయలుదేరుతాడు వీర. ఆ తర్వాత ఏమైంది.. ఆ వజ్రాన్ని చేరుకున్నాడా లేదా అనేది అసలు కథ..

ఈ రోజుల్లో పీరియడ్ సినిమాలు చాలా వస్తున్నాయి. అయితే అలాంటి సినిమాలు చేయాలి అనుకున్నప్పుడు ఖచ్చితంగా దానికి తగ్గట్టు సమయం కూడా ఇవ్వాల్సిందే. లేదంటే వచ్చే అవుట్ పుట్ పై ప్రభావం భారీగా పడుతుంది. హరిహర వీరమల్లు సినిమా విషయంలో జరిగిన మెయిన్ పొరపాటు ఇదే. 30 రోజులు సీన్ 3 రోజులు.. 8 గంటల కాల్షీట్ 2 గంటలకు పడిపోయినప్పుడే.. సినిమా క్వాలిటీ అమాంతం పడిపోయిందని మనం అర్థం చేసుకోవాలి. అన్నీ తెలిసిపోతున్నా కానీ.. పవన్ ఉన్నాడుగా ఆయన చూసుకుంటాడులే అని ఏదో ఒక చిన్న ఆశ లోపల అలాగే ఉండిపోయింది. హరిహర వీరమల్లు చూసిన తర్వాత అది కూడా పోయింది. ఫస్టాఫ్ చూశాక పర్లేదు ఏదో ట్రై చేశాడు.. మరీ దారుణంగా అయితే లేదు కదా అనుకోవచ్చు. చాలా వరకు సన్నివేశాలు ఊహించదగ్గవే ఉన్నా కూడా ఎలివేషన్ బాగానే ఇచ్చారు. దాంతో ఇలాగే సినిమా అంతా ఉంటే కచ్చితంగా హిట్ అవుతుంది అనే నమ్మకం అభిమానుల్లో కూడా కనిపించింది. సరిగ్గా అప్పుడే మొదలైంది సెకండ్ హాఫ్.. ఇది చూశాక ఈ సినిమా విడుదల కాకపోయి ఉంటే బాగుండేది అని చాలా మంది పవన్ అభిమానులు కూడా కచ్చితంగా మనసులో అనుకొని ఉంటారు. సీజీ వర్క్స్ ఈ సినిమాను పూర్తిగా చంపేశాయి. చిన్న చిన్న సినిమాలకు కూడా ఎంతో అద్భుతమైన గ్రాఫిక్స్ చేసుకుంటున్న ఈ రోజుల్లో.. పవన్ కళ్యాణ్ లాంటి సూపర్ స్టార్ సినిమాలో ఉన్న ఇలాంటి సిజి చేశారంటే తప్పు ఎవరిది..? ఇందులో పవన్ తప్పు కూడా ఉంది.. ఆయన ఉన్న బిజీకి ఇలాంటి సబ్జెక్టు ఒకే చేయడమే తప్పు. చేశాక కచ్చితంగా డేట్స్ ఇవ్వాలి.. ఇవ్వకుండా చుట్టేస్తాం అంటే ఇలాంటి ఫలితమే వస్తుంది. ఇందులో దర్శక నిర్మాతల తప్పు ఎంత ఉందో.. పవన్ తప్పు కూడా అంతే ఉంది. ఆయన డేట్స్ ఇవ్వలేదు.. ఇచ్చిన డేట్స్ అసలు సరిపోలేదు.. ఫలితం స్క్రీన్ పై కనిపించింది. సినిమాను దారుణమైన ట్రోల్ మెటీరియల్ గా నిలబెట్టింది.. ఆ సీజీ దెబ్బకు కొన్ని మంచి సీన్స్ కూడా పాడైపోయాయి. ప్రతిసారి ఒక కష్టం రావడం.. హీరో వెళ్లి దాన్ని పరిష్కరించడం.. ఇదే సరిపోతుంది.. హిందూ ధర్మ రక్షణ అనే మంచి పాయింట్ తీసుకున్నప్పుడు.. దానిమీద ఇంకొన్ని మంచి సీన్స్ రాసుకొని ఉంటే బాగుండేది. అది వదిలేసి కథని ఏటెటో తీసుకెళ్లిపోయారు.



పవన్ కళ్యాణ్ యాక్టింగ్ గురించి కొత్తగా ఏం చెప్పాలి.. ఆయన స్వాగ్ కనిపిస్తుంది అంతే.. రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత ఆయన యాక్షన్ సినిమాలు చాలా తక్కువగా చేశాడు. కానీ వీరమల్లులో మాత్రం అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలున్నాయి. వాటన్నింటిలో చాలా పవర్ ఫుల్ గా కనిపించాడు జనసేనాని. నిధి అగర్వాల్ కూడా తనకు ఇచ్చిన పాత్రను సమర్ధవంతంగా పోషించింది. ఔరంగజేబు పాత్రలో బాబి డియోల్ భయపెట్టాడు. తనికెళ్ల భరణి, సత్యరాజ్, సునీల్.. ఇలా చెప్పకుంటూ పోతే సినిమాలో చాలామంది నటులు ఉన్నారు. వాళ్ళందరూ తమ తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు.హరిహర వీరమల్లు సినిమాకు ఆయువుపట్టు కీరవాణి సంగీతం అని చెప్పారు. కాకపోతే సినిమా చూసిన తర్వాత అంత ఇంపాక్ట్ అనిపించదు. కొన్ని సన్నివేశాలలో మాత్రమే ఆయన బ్యాగ్రౌండ్ స్కోర్ బాగా అనిపిస్తుంది. ఎడిటర్ ప్రవీణ్ కేఎల్ తన పనితనం ఫస్టాఫ్ వరకు బాగానే చూపించాడు.. కానీ సెకండ్ హాఫ్ ఆయన చేతుల్లో కూడా ఏమీ లేదు. సినిమాటోగ్రఫీ కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. నిర్మాత క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ ఆవాల్సి వచ్చింది. పవన్ డేట్స్ ఇవ్వలేదు కాబట్టి ఉన్నంతలో చుట్టేశారని స్పష్టంగా అర్థమవుతుంది. ఇక దర్శకులు జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి ఆకట్టుకోలేదు. కేవలం హిందూ ధర్మం కాపాడడం అనే లైన్ తీసుకున్నారు కానీ దాన్ని పూర్తిస్థాయిలో డెవలప్ చేయలేదు అనిపించింది. చెప్పకోదగ్గ సన్నివేశాలు కూడా పెద్దగా ఏమీ లేవు.

## హ్యాపీ బర్త్ డే కేటీఆర్

తెలంగాణలో ప్రధాన రాజకీయ నాయకుడిగా రాణిస్తున్న మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అలియాస్ కేటీఆర్ నేడు 49వ పడిలోకి అడుగుపెట్టారు. జూలై 24వ తేదీన పుట్టిన ఆయన జీవితంలో ఎన్నో అనుభవాలు, పదవులు.. వ్యక్తులను కలిశారు. బర్త్ డే సందర్భంగా కేటీఆర్ గురించి పది ముఖ్యమైన రహస్యాలు తెలుసుకుందాం.తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్కు కుమారుడిగా కేటీఆర్ 24 జూలై 1976లో జన్మించారు. తండ్రి వారసత్వంగా కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. తండ్రి అలుపెరగని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం చేస్తున్న క్రమంలో అనూహ్యంగా కేటీఆర్ రాజకీయ రంగంలోకి దిగారు. తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ వచ్చిన ఆయన అనంతరం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమితులయ్యారు.తండ్రికి తగ్గట్టు కేటీఆర్ వాక్చాతుర్యం.. రాజకీయాలు తెలుసు. అటు మాస్.. క్లాస్ వర్గాలను కలుపుకుని కేటీఆర్ మాట్లాడుతారు. సబ్బండ వర్గాలను కలిపేసుకుంటారు. తండ్రి కేసీఆర్ మాదిరి కేటీఆర్కు భాషపై విశేషమైన పట్టు ఉంది. సామెతలు, కథలు, ఇతిహాసాలు అన్నింటిపైన కేటీఆర్ అవగాహన ఉంది.ఆంగ్ల భాషపై కూడా కేటీఆర్ అపారమైన జ్ఞానం ఉంది. విదేశీయుల మాదిరి అక్కడి స్లాంగ్లో కేటీఆర్ అనర్గళంగా మాట్లాడగలుగుతాడు. అతడి భాషే కేటీఆర్ను అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటేలా చేసింది. హైదరాబాద్లో జరిగిన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సులో ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్తో కేటీఆర్ అద్భుతంగా మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కేటీఆర్కు రానంత పేరు ప్రతిష్టలు తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం వచ్చింది. ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు బాధ్యతలు చేపట్టి ఆ పదవికే వన్నె తెచ్చారు. ఇప్పటికే దేశంలో ఉత్తమ్ ఐటీ మంత్రిగా కేటీఆర్కు గుర్తింపు ఉంది. అప్పడే ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు. ఐటీ రంగాన్ని హైదరాబాద్లో సుస్థిరం చేశాడు. ప్రపంచంలోని అన్ని ప్రధాన ఐటీ కంపెనీలను తెలంగాణకు తీసుకువచ్చాడు.గొప్ప రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన కేటీఆర్ ఉన్నత చదువులు చదివారు. అతడి పేరు వెనుక రెండు పీజీ పట్టాలు చేశారు. నిజాం కళాశాలలో డిగ్రీ చేసిన కేటీఆర్ పూణె యూనివర్సిటీలో ఎమ్మెస్సీ బయో టెక్నాలజీ చేశారు. న్యూయార్క్లోని బరూచ్ కళాశాలలో ఎంబీఏ పూర్తి చేశారు. అక్కడే కొన్నాళ్లు ఉద్యోగం చేశారు. కుటుంబపరంగా.. స్నేహంపరంగా కేటీఆర్కు మంచి పేరు ఉంది. కేటీఆర్ తన బావ హరీశ్ రావుతో మంచి సాన్నిహిత్యం ఉంది. భవిష్యత్లో కేసీఆర్ తర్వాత ముఖ్యమంత్రి ఎవరు అంటే కేటీఆర్ అని గుర్తుకు వస్తుంది. కేటీఆర్ జాతీయ, అంతర్జాతీయ వేదికల్లో ప్రధాన వక్తగా వెళ్తుంటారు.

### కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు: రేవంత్ రెడ్డి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఎంఎల్ఎ కెటిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలన్నారు. కెటిఆర్‌కు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. కెటిఆర్ 48వ బర్త్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కేక్ కటింగ్ కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు చేయిస్తు న్నారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించి, పేద లు బట్టలు, అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ భవన్ లో పండుగ వాతావరణం నెలకొంది. తమ అభిమాన నాయకుడిపై తమకున్న ప్రేమను చాటుకునేందుకు రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.



## రైల్వే ప్రయాణికులకు అలర్ట్

భారతీయ రైల్వే ప్రయాణికులకు అలర్ట్. రైలు ప్రయాణానికి సంబంధించిన అత్యవసర కోటా (ఎమర్జెన్సీ కోటా) నిబంధనలను భారత రైల్వేశాఖ ఇటీవల కఠినతరం చేసింది. వీటి ప్రకారం.. ఇకపై అన్ని అత్యవసర కోటా దరఖాస్తులను ప్రయాణానికి కనీసం ఒక రోజు ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో సైతం అదే రోజు దరఖాస్తు చేసుకునే పద్ధతిని పూర్తిగా రద్దు చేశారు. అయితే ఇలా చేయడానికి ఓ పెద్ద కారణమే ఉంది. అదే రోజు టికెట్లు బుక్ చేసుకోవడం వల్ల రైల్వే ఛార్ట్‌ల తయారీని సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. దీని వల్ల కార్యకలాపాల్లో జాప్యం జరుగుతోంది. వీటిని పూర్తిగా నిర్మూలించడానికే భారతీయ రైల్వేశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. కొత్త నిబంధనల ప్రకారం.. దరఖాస్తులకు నిర్దిష్ట గడువు సమయాలను (కటాఫ్ టైమ్స్) కూడా నిర్ణయించారు. ఉదయం 00:00 గంటల (12 గంటల) నుంచి మధ్యాహ్నం 14:00 (2 గంటల) మధ్య బయలుదేరే రైళ్లకు సంబంధించిన అత్యవసర కోటా దరఖాస్తులు.. అంతకు ముందు రోజు మధ్యాహ్నం 12 గంటలలోపు ఈక్యూ సెల్‌కు చేరాలి. అలాగే మధ్యాహ్నం 14:01 గంటల నుంచి రాత్రి 23:59 గంటల మధ్య బయలుదేరే రైళ్లకు.. అంతకు ముందు రోజు సాయంత్రం 4 గంటలలోపు దరఖాస్తులు అందాల్సి ఉంటుంది. ఆదివారాలు లేదా ప్రభుత్వ సెలవు దినాల్లో.. దరఖాస్తులను అంతకు ముందు పని దినం నాడే సమర్పించాలి.



## ఇక నాన్‌స్టాప్ వర్షాలే వర్షాలు

తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 9 జిల్లాలకు ఆరెంజ్, 24 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో 20 సెంటిమీటర్లకుపైగా వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ తెలిపింది. కరీంనగర్, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవడంతో పాటు.. గంటకు 30-40 కి.మీ



## 18 నెలల్లోనే 49 కిలోలు తగ్గిన సారా అలీ ఖాన్

ఒకప్పుడు 96 కిలోల బరువు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడిన ఆ నటి, ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఒక ఫిట్‌నెస్ ఐకాన్. ఈ ప్రయాణం వెనుక షార్ట్‌కట్స్ లేవు, కేవలం పక్కా ప్లానింగ్‌తో కూడిన డైట్, వర్కౌట్స్ మాత్రమే ఉన్నాయి. హార్మోనల్ ప్రాబ్లమ్స్‌తో పోరాడినా, పట్టు వదలకుండా ఈ బ్యూటీ సాధించిన ఈ మార్పు అందరికీ ఒక పెద్ద ఇన్‌స్పిరేషన్. సరైన ఫోకస్ ఉంటే ఎవరైనా తమ లైఫ్‌ను మార్చుకోవచ్చని ఆమె ప్రూవ్ చేసింది. ఆ నటి పేరే సారా అలీ ఖాన్. సారా (29) అధిక బరువుకు అసలు కారణం పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ . ఇది బరువు తగ్గడాన్ని చాలా కష్టతరం చేసే హార్మోనల్ సమస్య. దీనికి తోడు, అమెరికాలో ఉన్నప్పుడు జంక్ ఫుడ్ తినడం, వర్కౌట్లు చేయకపోవడం వల్ల ఆమె వెయిట్ పెరిగిందే తప్ప తగ్గలేదు.

సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

# మెడికల్ సీట్ల కేటాయింపులో మార్పులు

వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ప్రాంతాల వారీగా ఉన్న నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం పదేళ్ల కాలపరిమితి ముగిసినందున స్థానిక విద్యార్థులతోనే సీట్లు భర్తీ చేయనున్నారు. ఇప్పటికే రెండు రాష్ట్రాల హెల్త్ వర్సిటీలు సీట్ల కేటాయింపు ప్రక్రియను వేర్వేరుగా చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అడ్మిషన్లకు సంబంధించి ఇప్పటి వరకూ ఉన్న నిబంధనలకు ఏపీ ప్రభుత్వం సవరణ చేసింది. స్థానిక, స్థానికేతర వ్యత్యాసంతో పాటు ఏయూ, ఎస్వీయూ ప్రాంతాల విద్యార్థులకు సీట్ల కేటాయింపులకు సంబంధించిన సవరణ జీవోను ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి. కృష్ణబాబు బుధవారం జారీ చేశారు. ఉమ్మడి ఏపీలో రాష్ట్రస్థాయి కాలేజీగా ఉన్న సిద్ధార్థ మెడికల్ కాలేజీలోని సీట్లను 36:42:22 నిష్పత్తిలో ఓయూ, ఏయూ, ఎస్వీయూ ప్రాంతాల వారీగా కేటాయించేవారు. ఇప్పుడు ఓయూ పరిధిలోని విద్యార్థులకు కేటాయించే సీట్లను ప్రభుత్వం రద్దు చేసింది. ఏయూ ప్రాంత విద్యార్థులకు 65.62 శాతం, ఎస్వీయూ పరిధిలో 34.38 శాతం చొప్పన సీట్లను కేటాయించింది.






## భర్త నాలుక కొరికి మింగేసిన భార్య

దంపతుల మధ్య గొడవ తారాస్థాయికి చేరుకోవడంతో భర్త నాలుకను భార్య కొరికి మింగేసింది. ఈ సంఘటన బిహార్ రాష్ట్రం గయా ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _ ఖిజ్రసరాయ్ ప్రాంతంలో భార్యభర్తలు మధ్య గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. బుధవారం దంపతులు మధ్య గొడవ తారాస్థాయికి చేరుకోవడంతో భర్త మీద పడి నాలుకను కొరికి మింగేసింది. వెంటనే భర్తను స్థానిక ఆస్పత్రికి తరలించారు. రక్తస్రావం ఎక్కువగా మగధ్ వైద్య ఆస్పత్రికి డాక్టర్లు రిఫర్ చేశారు. ఇంత జరిగినా కూడా ఆస్పత్రిలో భర్తపై భార్య ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఇద్దరు గొడవపడ్డారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు వెల్లడించారు.



## పంత్ గాయం తీవ్రంగానే ఉంది: సాయి సుదర్శన్

వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ గాయం నొప్పి తీవ్రంగానే ఉందని బ్యాటర్ సాయి సుదర్శన్ తెలిపారు. అతడి గాయం పరిస్థితిపై ఇవాళ అప్‌డేట్ వచ్చే అవకాశం ఉందన్నారు. పంత్ గాయంపై సాయి స్పందించారు. పంత్ బ్యాటింగ్‌కు రాకపోయినా ఆ నష్టాన్ని భర్తీ చేసుకుంటామని వివరించారు. ఇంకా ముగ్గురు ఆల్‌రౌండర్లు ఉన్నారని సాయి స్పష్టం చేశారు. భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్ మొదటి రోజు 83 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 264 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(58), సాయి సుదర్శన్(61), కెఎల్ రాహుల్(46), శుబ్‌మన్ గిల్(12) పరుగులు చేసి ఔటయ్యాడు. రిషబ్ పంత్ 37 పరుగులు చేసి రిటైర్డ్ హార్ట్‌గా వెనుదిరిగాడు. ప్రస్తుతం క్రీజులో రవీంద్ర జడేజా(19), శార్ధూల్ టాకూర్ (19) పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు. ఇంగ్లాండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ రెండు వికెట్లు తీయగా క్రిష్ వోక్స్, లయన్ డవ్సన్ చెరో ఒక వికెట్ తీశారు.




## శక్తిమంతమైన పాస్‌పోర్ట్ ర్యాంకింగ్‌లో

# భారత్ దూసుకెళ్లిన దిశగా

ప్రపంచంలోని అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ ఈ ఏడాది మెరుగైన స్థానాన్ని సాధించింది. గతేడాది కంటే మెరుగై, ఈ సారి 77వ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ప్రకారం, ఈ ర్యాంకింగ్ దేశాల పాస్‌పోర్ట్‌లు అందించే వీసా రహిత ప్రయాణ అవకాశాలు, అంతర్జాతీయ సంబంధాల బలం ఆధారంగా నిర్ణయించబడుతుంది. భారత్ ఈ ర్యాంకింగ్‌లో దూసుకెళ్లడం దేశ ప్రతిష్ఠను, అంతర్జాతీయ ప్రయాణ సౌలభ్యాన్ని ప్రతిబింబిస్తుంది. అయితే, వీసా రహిత గమ్యస్థానాల సంఖ్యలో భారత్ స్వల్పంగా తగ్గింది. గతంతో పోలిస్తే, 62 దేశాల నుంచి 59 దేశాలకు వీసా ఫ్రీ ఎంట్రీ సంఖ్య తగ్గినప్పటికీ, మలేషియా, మాల్దీవులు, ఇండోనేషియా, థాయ్‌లాండ్ వంటి ఆసియా దేశాలు భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్లకు వీసా లేకుండా ప్రవేశాన్ని అనుమతిస్తున్నాయి. ఈ దేశాలు పర్యాటక, వ్యాపార ప్రయాణాలకు ఆకర్షణీయమైన గమ్యస్థానాలుగా ఉన్నాయి, ఇది భారతీయులకు ప్రయాణ సౌకర్యాన్ని మరింత పెంచుతుంది. ఈ ర్యాంకింగ్‌లో భారత్ ఇంకా మెరుగుపడేందుకు అవకాశాలు ఉన్నాయి. అంతర్జాతీయ దౌత్య సంబంధాలను బలోపేతం చేయడం, వీసా ఒప్పందాలను విస్తరించడం ద్వారా భారత పాస్‌పోర్ట్ శక్తిని మరింత పెంచవచ్చు. ఆసియా దేశాలతో పాటు ఇతర ఖండాల్లోని దేశాలతో వీసా రహిత ఒప్పందాలను పెంచడం ద్వారా భారతీయ ప్రయాణికులకు మరిన్ని అవకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ దిశగా భారత్ అడుగులు వేస్తే, రాబోయే ఏళ్లలో పాస్‌పోర్ట్ ర్యాంకింగ్‌లో మరింత ఉన్నత స్థానం సాధించవచ్చు.

## సుప్రీంకోర్టుకు ప్రభాకర్‌రావు



తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో మలుపు చోటు చేసుకుంది. స్పెషల్ ఇన్విస్టిగేషన అధికారులు తనను వేధిస్తున్నారని సిబిఐ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుసుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తనను ప్రతి రోజూ విచారణకు పిలుస్తూ తనను వేధింపులకు గురి చేస్తున్నారని చెప్పారు. తనకు సుప్రీంకోర్టు ఇచ్చిన వెసులుబాటును విచారణ పేరుతో తొలగిస్తున్నారని ప్రభాకర్ రావు పిటీషన్ వేశారు. మరోవైపు ప్రభాకర్ రావుకి ఇచ్చిన రిలీఫ్ కొట్టివేయాలంటూ సిట్ అధికారులు కూడా సుప్రీంకోర్టులో పిటీషన్ వేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు విచారణకు సహకరించక పోయినందునే వరసగా పిలవాల్సి వచ్చిందని వారు పిటీషన్ లో వివరించారు. ఇరు వర్గాల పిటీషన్లను స్వీకరించిన సుప్రీంకోర్టు కేసు విచారణ ఆగస్టు 4వ తేదీకి వాయిదా సుప్రీంకోర్టు వేసింది. ఇదిలా ఉండగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ప్రభాకర్‌రావు గత జూలై 15 న మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. డిసిపి విజయకుమార్, ఏసిపి వెంకటగిరి ఆయనను సుమారు ఎనిమిదిన్నర గంటల పాటు విచారించారు.




## అవి అక్రమ అరెస్టులు కావు

కూటమి ప్రభుత్వం తమపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తోందని వైసీపీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని, అవి అక్రమ అరెస్టులు కావని సిట్ విచారణ జరిపిన తర్వాత తీసుకుంటున్న చర్యలని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టంచేశారు. ఏలూరు జిల్లా చింతలపూడిలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ అక్రమ కేసులు, అరెస్టులంటే వైసీపీ పాలనలో పెట్టిన కేసులేనన్నారు. ప్రజలు రాక్షస పాలనకు తెరదించి కూటమికి 164 సీట్లు ఇచ్చారని చెప్పారు. ఒక్క ఏడాదిలోనే ఈ పాలన బాగుంటే వచ్చే నాలుగేళ్లల్లో ఏ విధంగా అభివృద్ధి చేయాలన్న రూపకల్పన జరుగుతోందని తెలిపారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తగ్గని క్రేజ్

అందం..అభినయం కలబోసినట్లుగా కనిపించే మరాఠి బొమ్మ భాగ్యశ్రీ బోర్సే టాలీవుడ్ లో వరుస ఛాన్స్ లు కొట్టేస్తుంది. మోడలింగ్ నుంచి సినీ పరిశ్రమకు పరిచయమైన భాగ్యశ్రీ బోర్సే గత ఏడాది రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'మిస్టర్ బచ్చన్' సినిమాలతో తెలుగు చిత్ర పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చింది. అయితే తొలి సినిమా భారీ డిజాస్టర్ అయినప్పటికి భాగ్యశ్రీ బోర్సే కేరీర్కు ఢోకా లేకుండా పోయింది. తొలి సినిమాతో కుర్రాళ్ల గుండెల్లో గిలిగింతలు పెట్టిన లక్ స్టార్ భాగ్యశ్రీ భోర్సేకు ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస అవకాశాలు దక్కుతున్నాయి. విజయ్ దేవరకొండ సరసన 'కింగ్‌డమ్', రామ్ సరసన 'ఆంధ్రా కింగ్ తాలూకా'లో ఆమె హీరోయిన్‌గా నటిస్తుంది. మలయాళీ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ సరసన 'కాంత' చిత్రంలోనూ భాగ్యశ్రీ హీరోయిన్.





## లండన్ చేరుకున్న ప్రధాని మోదీ

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు దేశాల పర్యటనలో భాగంగా బుధవారం లండన్ చేరుకున్నారు. దీంతో అక్కడి ప్రవాస భారతీయులు మోదీకి ఘన స్వాగతం పలికారు. భారత జెండాలు పట్టుకుని మోదీ మోదీ అంటూ నినాదాలు చేశారు. వందలాది మంది ప్రజలు ఆయన్ను చూసేందుకు వచ్చారు. అందుకు సంబంధించిన దృశ్యం సెలబ్రేషన్ వాతావరణాన్ని తలపించింది. భారత సంస్కృతిని విదేశాల్లో ప్రతిబింబించగల ఈ అద్భుత దృశ్యం అక్కడి వీధుల్లో కనిపించింది. మోదీ సందర్శన ఒక అధికారిక పర్యటన మాత్రమే కాక, ఒక భావోద్వేగంగా మారింది. ఆ క్రమంలో మోదీ వారిని పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ రెండు రోజుల అధికారిక సందర్శనలో భారత్-యూకే మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయనున్నారు. ఈ క్రమంలో లండన్‌లో దిగిన మోదీ, బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో చర్చలు జరపనున్నారు. ఈ సందర్శన ఆర్థిక సహకారాన్ని, ఉద్యోగ సృష్టిని పెంపొందించడానికి కీలకమైన అడుగుగా భావిస్తున్నారు నిపుణులు.

## ఈజీ మనీ కోసం డ్రగ్స్ పెడ్లింగ్

డ్రగ్ పెడ్లర్లు ఆయుధాలు వినియోగిస్తున్నారనే విషయంలో కొంత అనుమానం ఉండేదని, కానీ తాజాగా ఘటనలతో పెడ్లర్లు ఆయుధాలు వాడుతున్నట్లుగా గుర్తించినట్లు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ అన్నారు. హైదరాబాద్‌లో ముంబైతో సంబంధమున్న ముఠాతో సహా మూడు డ్రగ్స్ ముఠాలు హెచ్‌న్యూ పోలీసులకు పట్టుబడ్డాయని, వీరి నుంచి పెద్ద ఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు సి వి ఆనంద్ తెలిపారు. బషీర్‌బాగ్‌లోని సిసిఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డ్రగ్స్ సైప్లె చేస్తున్న ఇద్దరు నైజీరియన్లతో సహా ఏడుగురు నిందితుల అరెస్ట్ వివరాలను సివి ఆనంద్ వెల్లడించారు. నార్కోటిక్స్ వింగ్ పోలీసుల దాడుల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయని, ముంబైతో సంబంధం ఉన్న హైదరాబాద్ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. కొకైన్, ఎఫిడ్రన్ సరఫరా చేస్తున్న డ్రగ్స్ పెడ్లర్లను అరెస్ట్ చేశారు.w

